క్లుప్తంగా

మున్సిపల్ కమిషనర్‌గా అశోక్‌రెడ్డి బాధ్యతల స్వీకరణ



అశోక్‌రెడ్డిని సన్మానిస్తున్న మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్, కౌన్సిలర్లు

నేరేడుచర్ల : స్థానిక మున్సిపల్ కమిషనర్‌గా ఎ.అశోక్‌రెడ్డి శుక్రవారం బాధ్యతలు చేపట్టారు. ప్రస్తుతం పనిచేసిన కమిషనర్ వెంకటేశ్వర్లు మంచిర్యాల జిల్లాకు బదిలీపై వెళ్లారు. ఈ సందర్భంగా అశోక్‌రెడ్డిని మున్సిపల్ చైర్మన్ బచ్చలకూరి ప్రకాశ్, వైస్‌చైర్మన్ అలక సరిత, కౌన్సిలర్లు ఘనంగా సత్కరించారు.

రామాలయ పునర్నిర్మాణానికి విరాళాలు అందజేత



విరాళం అందజేస్తున్న దాత కాటేపల్లి కృష్ణ

కోదాడఅర్బన్ : పట్టణంలోని రామాలయం పునఃనిర్మాణలో భాగంగా మార్చి 20న దేవతామూర్తుల విగ్రహాల ప్రతిష్ఠ మహోత్సవానికి పట్టణానికి చెందిన పలువురు వైశ్య ప్రముఖులు శుక్రవారం భారీగా విరాళాలు అందజేశారు. పట్టణానికి చెందిన సూరే రాఘవరావు రూ.12లక్షలు, ఇమ్మడి సూర్యప్రకాష్ కుమారుడు ఇమ్మడి రమేష్ రూ.10లక్షలు, నీలా సత్యనారాయణ రూ.10లక్షలు, చీదళ్ల కృష్ణమూర్తి రూ.10లక్షలు, కాటేపల్లి నరసింహారావు రూ.10లక్షలు, చెక్క హరిబాబు రూ.10లక్షలు, కాకుమాను శ్రీపతిరెడ్డి రూ.10లక్షల విరాళాలు అందజేసినట్లు ధర్మకర్తలు నాగుబండి రంగా, నాగుబండి రంగనాథ్, ఉత్సవ కమిటీ సభ్యులు తెలిపారు.

టీఎస్‌పీఎస్సీ సభ్యురాలు రజినీకుమారికి సన్మానం

మునగాల : టీఎస్‌పీఎస్సీ బోర్డు సభ్యురాలిగా ఇటీవల నియమితులైన పాల్వాయి రజినీకుమారిని శుక్రవారం హైదరాబాద్‌లో మండలానికి చెందిన పలువురు యువకులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆమెను శాలువాతో సత్కరించారు. అనంతరం వారు మాట్లాడారు. జీఓ 46పై చర్చించాలని కోరారు. కలిసిన వారిలో మండలానికి చెందిన యువకులు మీసేవ శర్మ, సిరికొండ సతీష్, సిరికొండ అజయ్, లొడంగి గోపి, పసుపులేటి సందీప్, తరుణ్, నవీన్, సాయి ఉన్నారు.

విద్యార్థులకు వసతులు కల్పించాలి

మఠంపల్లి : మండల కేంద్రంలోని మోడల్ స్కూల్‌లో విద్యార్థులకు కనీస వసతులు కల్పించాలని ఎస్ఎస్‌యూఐ మండల అధ్యక్షుడు జగన్‌నాయక్ కోరారు. శుక్రవారం ఆయన స్థానికంగా మోడల్‌ను సందర్శించి విద్యార్థులతో మాట్లాడిన అనంతరం విలేకరులతో మాట్లాడారు. మోడల్‌స్కూల్‌లో నీటివసతి సక్రమంగా లేదని, గదులకు తలుపులు, ఫ్యాన్లు, హాస్టల్‌లో మెనూ సరిగా లేదని వెంటనే అధికారులు సమస్యను పరిష్కరించాలని కోరారు. ఆయన వెంట సంఘం నాయకులు అచ్చీరాం, రామ్‌చరణ్, విద్యార్థులు తదితరులున్నారు.

రోడ్డు ప్రమాదంలో దంపతులకు తీవ్ర గాయాలు

మునగాల : రోడ్డు ప్రమాదంలో దంపతులకు తీవ్ర గాయాలయ్యా యి. ఈ ఘటన శుక్రవారం మునగాల మండలం మాధవరం శివారులో విజయవాడ–హైదరాబాద్ హైవేపై జరిగింది. వివరాలు.. ఆంధ్రప్రదేశ్‌లోని విజయవాడలో అటవీశాఖలో విధులు నిర్వర్తిస్తున్న జీవీఎస్. మురళీకృష్ణ తన భార్యతో కలిసి కారులో విజయవాడ నుంచి హైదరాబాద్ వెళ్తున్నాడు. మార్గమధ్యలో మునగాల మండలం మాధవరం గ్రామ శివారులో కారు అదుపుతప్పి డివైడర్‌ను ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో మురళీకృష్ణ రెండు కాళ్లకు తీవ్ర గాయాలు కాగా అతడి భార్య నడుముకు గాయాలయ్యాయి. స్థానికులు 108 లో సూర్యాపేట ఏరియా ఆస్పత్రికి తరలించారు. ప్రమాదానికి సంబంధించి ఎటువంటి ఫిర్యాదు అందలేదని స్థానిక ఎస్‌ఐ అంజిరెడ్డి తెలిపారు.

నిధులు కేటాయించాలి

నేరేడుచర్ల : కేంద్ర ప్రభుత్వం విద్యారంగానికి నిధులు కేటాయించాలని టీఎస్ యూటీఎఫ్ జిల్లా కార్యదర్శి అనిల్‌కుమార్ అన్నారు. శుక్రవారం దేశ వ్యాప్తంగా ఒక్కరోజు సమ్మెలో భాగంగా టీఎస్ యూటీఎఫ్ సంఘీభావంగా మండలంలోని పెంచికల్‌దిన్న జెడ్పీ ఉన్నత పాఠశాల, ఎంపీఎస్ స్కూల్‌లలో నల్లబ్యాడ్జీలతో నిరసన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో గెజిటెడ్ హెచ్‌ఎం ఎల్. శ్రీనివాస్‌రావు, నాయకులు గోపయ్య, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఉత్తమ్ సహకారంతో అభివృద్ధి

గరిడేపల్లి : రాష్ట్ర ఇరిగేషన్, పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి సహకారంతో మండలంలోని పోనుగోడు గ్రామ అభివృద్ధి చేస్తానని టీపీసీసీ ఆర్గనైజింగ్ కార్యదర్శి మాజీ ఎంపీటీసీ కటికం రమేష్ అన్నారు. శుక్రవారం గ్రామంలో 12వ వార్డులో ఉపాధిహామీ పథకం నిధులతో నిర్మిస్తున్న సీసీరోడ్డు పనులకు ఆయన శంకుస్థాపన చేసి మాట్లాడారు. కార్యక్రమంలో ఎంపీటీసీ వెంకటరమణ, లక్ష్మీనారాయణ, రాంబాబు, వెంకటేశ్వర్లు ఉన్నారు.

కేంద్ర ప్రభుత్వాన్ని గద్దెదించే వరకు పోరాటాలు

హుజూర్‌నగర్ : కేంద్రంలోని మోదీ ప్రభుత్వాన్ని గద్దెదించే వరకు పోరాటాలు కొనసాగుతాయని రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు కొప్పోజు సూర్యనారాయణ, రైతు సంఘం రాష్ట్ర నాయకుడు పల్లె వెంకట్‌రెడ్డి, ఐఎన్‌టీయూసీ నియోజకవర్గం అధ్యక్షుడు బెల్లంకొండ గురువయ్య, రైతు కూలీ సంఘం జిల్లా నాయకులు పోటు లక్ష్మయ్య అన్నారు. కేంద్ర ప్రభుత్వ కార్మిక, కర్షక, ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసిస్తూ శుక్రవారం ఎస్‌కేఎం, కార్మిక సంఘాల ఐక్య కార్యాచరణ కమిటీ ఆధ్వర్యంలో హుజూర్‌నగర్‌లో ప్రదర్శన, బందును నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. రైతాంగ పోరాట ఫలితంగా కేంద్ర ప్రభుత్వం మూడు వ్యవసాయ చట్టాలను ఉపసంహరిస్తూ రైతులకు రాత పూర్వకంగా హామీ ఇచ్చిందని, కానీ నేటి వరకు అమలు చేయకపోగా వ్యవసాయ రంగాన్ని కార్పొరేట్ శక్తులకు కట్టబెట్టేందుకు ప్రయత్నం చేస్తుందని ఆరోపించారు. గతంలో రైతులపై పెట్టిన కేసులను బేషరతుగా ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం అశాస్త్రీయంగా నిర్ణయించిన మద్దతు ధరల కంటే తక్కువ ధరకు కొనుగోలు చేయడంతో రైతులు కోట్లాది రూపాయలు నష్టపోతున్నారని అన్నారు. కార్యక్రమంలో వివిధ పార్టీల, ప్రజా సంఘాల నాయకులు యల్లావుల రాములు, మేకల నాగేశ్వరరావు, జడ శ్రీనివాస్, శీలం శ్రీనివాస్, కాకి అజయ్, పాశం రామరాజు, పచ్చిపాల ఉపేందర్, జక్కుల రమేష్, దుగ్గి బ్రహ్మం, గుండు వెంకటేశ్వర్లు, జెట్టి ప్రసాద్, యలక సోమయ్య, దేవరం మల్లేశ్వరి, రమేష్, కష్ణ, మల్లయ్య, సైదా, హుస్సేన్, వెంకటరెడ్డి, గోపి, ముక్కంటి, రాము పాల్గొన్నారు.



హుజూర్‌నగర్ : పట్టణంలో ప్రదర్శన నిర్వహిస్తున్న నాయకులు



నేరేడుచర్లలో నిరసన వ్యక్తం చేస్తున్న కార్మిక సంఘాలు

కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

నడిగూడెం : కార్మిక, కర్షకుల సమస్యలను పరిష్కరించాలని గీత కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి బెల్లంకొండ వెంకటేశ్వర్లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం మండల కేంద్రంలో మోదీ ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక, కర్షక వ్యతిరేక విధానాలకు నిరసనగా ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో ఆయన పాల్గొని మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం రైతు, కార్మిక వ్యతిరేక చట్టాలను వెనక్కి తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి బెల్లంకొండ సత్యనారాయణ, నాయకులు కొరట్ల శ్రీనివాస్, వెంకన్న, లతీఫ్‌బాబు, శ్రీను, తిరుమలి, పెదవెంకన్న ఉన్నారు.

కేంద్ర ప్రభుత్వ వైఖరి నశించాలి

చిలుకూరు : ప్రజా వ్యతిరేక విధానాలపై కేంద్ర ప్రభుత్వ వైఖరి నశించాలని పలువురు సీపీఐ నాయకులు అన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేట్ పరం చేస్తున్న కేంద్ర ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా శుక్రవారం దేశవ్యాప్తంగా భారత్ బంద్ నిర్వహించారు. కార్యక్రమంలో పార్టీ మండల కార్యదర్శి మండవ వెంకటేశ్వర్లు, పార్టీ జిల్లా, మండల నాయకులు దొడ్డా వెంకటయ్య, సాహెబ్ అలీ, చిలువేరు అంజనేయులు, ముక్కా లక్ష్మీనారాయణ, మండవ అచ్చయ్య, చేపూరి కొండలు, రాము, దొడ్డా నాగేశ్వరరావు, కొడారు శ్రీను, మాదవరపు లక్ష్మయ్య, జానీ, అంజయ్య, రాంబాబు పాల్గొన్నారు.

గ్రామీణ బంద్ ప్రశాంతం

మునగాల : కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ దేశ వ్యాప్తంగా అఖిలపక్షం ఆధ్వర్యంలో చేపట్టిన గ్రామీణ బంద్ శుక్రవారం మండలంలో ప్రశాంతంగా ముగిసింది. ఈ బంద్‌లో అఖిలపక్ష నాయకులు, ఏఐటీయూసీ, ఏఐఎస్ఎఫ్, ఐఎన్‌టీయూసీ, గ్రామ పంచాయతీ ఉద్యోగుల సంఘం, భవన నిర్మాణ కార్మిక సంఘం, హమాలీలు, రిక్షా, ఆటో కార్మికులు పాల్గొన్నారు. కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు దేవరం వెంకటరెడ్డి, జిల్లా కమిటీ సభ్యుడు షేక్ సైదా, మండల రైతు సంఘం అధ్యక్ష, కార్యదర్శులు చందా చంద్రయ్య, డి.స్టాలిన్ రెడ్డి, సీఐటీయూ మండల కార్యదర్శి బచ్చలకూరి స్వరాజ్యం, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు ఆరె.రామకృష్ణారెడ్డి, కిన్నెర వెంకన్న, డీవైఎఫ్ఐ మండల కార్యదర్శి గడ్డం వినోద్, సీపీఐ మండల కార్యదర్శి ప్రభాకర్, జిల్లా సహాయ కార్యదర్శి సీతారామ్, మహిళా నాయకురాల్లు జూలకంటి విజయలక్ష్మి, జానీ, గుర్వమ్మ, వాణి పాల్గొన్నారు.

నేరేడుచర్లలో కార్మిక సంఘాల నిరసన

నేరేడుచర్ల : కేంద్రంలోని నరేంద్రమోదీ ప్రభుత్వం తీసుకొచ్చిన కార్మిక వ్యతిరేక చట్టాలను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం మండల కేంద్రంలో సీపీఎం, సీపీఐ పార్టీల అనుబంధ కార్మిక సంఘాల వేర్వేరుగా ర్యాలీలు, రాస్తారోకోలు నిర్వహించారు. కార్యక్రమంలో సీపీఎం, సీపీఐ నాయకులు పారేపల్లి శేఖర్‌రావు, దూళిపాల ధనుంజయ నాయుడు, నగేష్, నాయకులు తిరుపతయ్య, రాంమ్మూర్తి, శ్రీను, సైదులు, మీనయ్య ఉన్నారు.

కేంద్ర ప్రభుత్వంపై పోరాటం ఆగదు

కోదాడఅర్బన్ : కేంద్ర ప్రభుత్వ మెడలు వంచేదాకా మా పోరాటం ఆగదని ఐక్యకార్మిక సంఘాలు, రైతు కూలీ సంఘాల నాయకులు పేర్కొన్నారు. గ్రామీణ భారత్ బంద్‌లో భాగంగా శుక్రవారం కోదాడలో ఏఐటీయూసీ, సీఐటీయూ, ఐఎఫ్‌టీయూ, రైతు సంఘాల ఆధ్వర్యంలో స్థానిక సీపీఐ కార్యాలయం నుంచి రాజీవ్‌చౌరస్తా వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి మేకల శ్రీనివాసరావు అధ్యక్షతన సభ నిర్వహించారు. ఈ సభలో ఆయా సంఘాల నాయకులు వక్కవంతుల కోటేశ్వరరావు, బుర్రి శ్రీరాములు మాట్లాడారు. కార్యక్రమంలో పార్టీల నాయకులు లతీఫ్, సత్యనారాయణ, ధనమూర్తి, ఎం.ముత్యాలు, రాధాకృష్ణ, అచ్యుతరావు, నర్సింహారావు, బసవయ్య, ప్రసాద్, గోపమ్మ, మమత పాల్గొన్నారు.

మఠంపల్లి : దేశవ్యాప్తంగా అఖిలపక్ష కార్మిక సంఘాల భారత్ బంద్‌లో భాగంగా శుక్రవారం మండల కేంద్రంలో సీఐటీయూ ఆధ్వర్యంలో రాస్తారోకో నిర్వహించారు. కార్యక్రమంలో అఖిలపక్ష నాయకులు రసమియా, బాలునాయక్, పున్నయ్య, పాండునాయక్, రాజ్యలక్ష్మి, మంజుల, సంతోష్, నీలాబాయి, రవి, మైసయ్య, శాంతాకుమారి, గోవిందమ్మ, భవానీ, నాగులుమీరా, బాల్‌రెడ్డి, సుజాత, దేవదానం, దాసు తదితరులున్నారు.

గరిడేపల్లి : దేశవ్యాప్త సమ్మెలో భాగంగా మండల కేంద్రంలో శుక్రవారం ఏఐటీయూసీ, సీఐటీయూ, ఐఎఫ్‌టీయూ, ఐఎన్‌టీయూసీల ఆధ్వర్యంలో రాస్తారోకో నిర్వహించారు. కార్యక్రమంలో సీపీఐ మండల కార్యదర్శి పోకల వెంకటేశ్వర్లు, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు త్రిపురం అంజన్‌రెడ్డి, మాజీ జెడ్పీటీసీ పెండెం శ్రీనివాస్, సీఐటీయూ జిల్లా నాయకులు షేక్ యాకూబ్, మైబెల్లి, ఐఎఫ్‌టీయూ జిల్లా అధ్యక్షుడు కామళ్ల నవీన్, ఏఐటీయూసీ జిల్లా నాయకులు త్రిపురం సుధాకర్‌రెడ్డి, బాణోతు శివ, అంగన్‌వాడీ టీచర్స్, ఆశవర్కర్లు పాల్గొన్నారు.

మేళ్లచెరువు : కేంద్ర ప్రభుత్వం కార్మిక, రైతాంగ వ్యతిరేక విధానాలు విడనాడి నూతన కార్మిక చట్టాల ఆలోచనలు విరమించుకోవాలని సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యుడు వట్టెపు సైదులు పేర్కొన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో నిర్వహించిన దేశ వ్యాప్త సమ్మెలో భాగంగా రాస్తారోకో నిర్వహించారు. కార్యక్రమంలో బాలాజీ, శ్రీను, రామారావు, ఠాగూర్, గంగరాజు, నాగునాయక్, లక్ష్మి, నాగేంద్ర, ప్రమీల తదితరులు పాల్గొన్నారు.

మోతె : మోదీని గద్దెదించేంత వరకు పోరాడుతామని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మట్టిపెల్లి సైదులు అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో నిర్వహించిన సమ్మెలో పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో ఏఐకేఎంఎస్ జిల్లా సహాయ కార్యదర్శి కోట మధుసూదన్‌రెడ్డి, సీపీఎం మండల కార్యదర్శి ముల్కూరి గోపాల్‌రెడ్డి, ఏసు, స్వరాజ్యం, పోతయ్య, మల్లయ్య, తదితరులు పాల్గొన్నారు.



మఠంపల్లిలో రాస్తారోకో చేస్తున్న అఖిలపక్ష కార్మికులు



గరిడేపల్లి : రాస్తారోకో చేస్తున్న అఖిలపక్షాల నాయకులు



మేళ్లచెరువు : రాస్తారోకో చేస్తున్న సీఐటీయూ నాయకులు



మునగాల : అఖిలపక్షం ఆధ్వర్యంలో ధర్నాలో పాల్గొన్న కార్మికులు



చిలుకూరు : రాస్తారోకో చేస్తున్న సీపీఐ నాయకులు



నడిగూడెం : ఆందోళన చేస్తున్న నాయకులు

బస్ సర్వీసులు రద్దు

కోదాడఅర్బన్ : మేడారం సమ్మక్క, సారక్క జాతర సందర్భంగా కోదాడ డిపో నుంచి వివిధ రూట్లలో తిరిగే బస్ సర్వీసులను కొద్దిరోజుల పాటు రద్దు చేస్తున్నట్లు కోదాడ డిపో మేనేజర్ దేవులపల్లి శ్రీహర్ష శుక్రవారం తెలిపారు. కోదాడ డిపో పరిధిలోని దొండపాడు, కేశవాపురం, వెలిదండ, యాతవాకిళ్ల, నర్సింహులగూడెం, మట్టపల్లి గ్రామాల రూట్లలో తిరిగే బస్సులను ఈనెల 25వ రకు రద్దు చేస్తున్నట్లు, అందుకు ప్రయాణికులు సహకరించాలని ఆయన కోరారు.

నిధుల అవకతవకలపై విచారణ

మేళ్లచెరువు : మండల కేంద్రంలోని పీఏసీఎస్‌లో సీఈఓ నిధుల అవకతవకలకు పాల్పడ్డారని ఇటీవల రైతులు ఫిర్యాదు చేశారు. దీంతో శుక్రవారం అధికారులు విచారణ చేపట్టారు. పరిమితికి మించి దీర్ఘకాలిక రుణాలు, రుణాల మంజూరు, గోడౌన్ నిర్మాణంలో చేతివాటం వంటి అంశాలపై విచారణ చేపట్టారు. మరో రెండు రోజుల పాటు విచారణ జరగనున్నట్లు పూర్తి విచారణ అనంతరం వివరాలు వెల్లడిస్తామని అసిస్టెంట్ రిజిస్ట్రార్ అంజయ్య, జూనియర్ ఇన్‌స్పెక్టర్ అంబేద్కర్ తెలిపారు.

నంబర్ ప్లేట్‌లేని వాహనాలు నడిపితే చర్యలు

కోదాడరూరల్ : నంబర్ ప్లేట్ లేకుండా వాహనాలు నడిపితే చట్టరీత్యా చర్యలు తప్పవని పట్టణ సీఐ టి.రాము హెచ్చరించారు. శుక్రవారం పట్టణంలోని పలు సెంటర్‌లలో నంబర్ ప్లేట్, లైసెన్స్‌లు లేకుండా నడుపుతున్న ద్విచక్రవాహనాలపై స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. ఈ డ్రైవ్‌లో నంబర్ ప్లేట్, లైసెన్స్‌లు, సరైన పత్రాలు లేకుండా వాహనాలు నడుపుతున్న 53ద్విచక్రవాహనాలను పట్టుకొని జరిమానా విధించినట్లు తెలిపారు.

సమయాన్ని సద్వినియోగం చేసుకోవాలి

గరిడేపల్లి : విద్యార్థులు పరీక్షల సమయంలో భయాందోళనలు ఒత్తిడిలు లేకుండా సమయాన్ని సద్వినియోగం చేసుకోవాలని లయన్స్ క్లబ్ డిస్ట్రిక్ట్ చైర్మన్ బట్టు మధు, క్లబ్ అధ్యక్షుడు చల్లా ప్రభాకర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని కీతవారిగూడెం, రాయినిగూడెం పాఠశాలల్లో విద్యార్థులకు అల్పాహారం అందించే కార్యక్రమ ప్రారంభానికి మాజీ రీజనల్ చైర్మన్ లయన్స్ డ్రిస్టిక్ట్ చైర్మన్ సుందరి నాగయ్య, వ్యాపారవేత్త రాచకొండ శభరినాథ్ దాతలుగా సహకరించగా కార్యక్రమాలను హెచ్‌ఎంలు ఎం.సువర్ణ, డి.జానకిరెడ్డి ప్రారంభించారు. కార్యక్రమంలో క్లబ్ కార్యదర్శి జిలకర రామస్వామి, సభ్యులు గంటా రంగారెడ్డి, ఉప్పుల లక్ష్మారెడ్డి, చిత్రం విశ్వనాథ్, ఉపాధ్యాయులు సీహెచ్ వీరబాబు, దాడి నర్సిరెడ్డి, రామిశెట్టి వీరనారాయణ, ఏవీ ప్రసాద్, వెన్న శైలజ, ఎస్‌కె రఫీ, శేఖర్‌రెడ్డి, భాగ్యరాణి, వెంకటేశ్వర్లు, సత్యనారాయణ, రామారావు, గోవిందరెడ్డి, మంగమ్మ పాల్గొన్నారు.

కల్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ

మేళ్లచెరువు : మండలంలోని 55మంది లబ్ధిదారులకు మంజూరైన కల్యాణలక్ష్మి చెక్కులను మండల కేంద్రంలో ఎంపీపీ పద్మ సైదేశ్వరరావు శుక్రవారం పంపిణీ చేశారు. కార్యక్రమంలో తహసీల్దార్ జ్యోతి, గోవిందరెడ్డి తదితరులు పాల్గొన్నారు.


వైభవంగా రథసప్తమి వేడుకలు

హుజూర్‌నగర్ : పట్టణంలోని శ్రీవేణుగోపాల సీతారామచంద్రస్వామి దేవాలయంలో శుక్రవారం రథసప్తమి వేడుకలు వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో స్వామివారికి ప్రాతఃకాలార్చన, గులాబీ పూలతో సూర్య సహస్రనామాలు, ఆదిత్య హృదయ పారాయణం చేశారు. మహిళలు తిరుపావై సేవాకాలంను శ్రావ్యంగా గానం చేశారు. కట్టెల పొయ్యిపై పాయసం వండి స్వామివారికి సమర్పించి భక్తులకు ప్రసాదంగా పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఆలయ స్థానాచార్యులు, పూజారులు, అధికారులు, భక్తులు పాల్గొన్నారు.

హుజూర్‌నగర్‌రూరల్ : మండలంలోని బూరుగడ్డలో ఉన్న శ్రీఆదివరహా లక్ష్మీనర్సింహ వేణుగోపాల స్వామి దేవాలయంలో రథసప్తమి వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో ఉదయం సుప్రభాతసేవ, ఆరాధన, స్వామివార్లకు పంచామృతాలతో అభిషేకం, మంగళశాసనం, గోమాతకు పూజా కార్యక్రమాలను వైభవంగా నిర్వహించారు. అనంతరం శ్రీగోదా వేణుగోపాల భజన బృందం ఆధ్వర్యంలో భజన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ చైర్మన్ గండు సైదులు, ఈఓ ఎంపీ లక్ష్మణరావు, అర్చకులు హరీష్‌కుమార్‌చార్యులు, మనోహరాచార్యులు, కిరణ్‌గౌడ్, గోవిందరెడ్డి, గోపాలం, లింగయ్య, ఎలమంచమ్మ, భక్తులు పాల్గొన్నారు.



హుజూర్‌నగర్ : పాయసం వండుతున్న పూజారులు, మహిళలు



హుజూర్‌నగర్ రూరల్ : గోమాతకు పూజలు చేస్తున్న భక్తులు

మఠంపల్లి : మండలంలోని మట్టపల్లి క్షేత్రంలో గల శ్రీలక్ష్మీనరసింహ వేదస్మార్త పాఠశాలలో శుక్రవారం మాఘమాసం రథసప్తమి వేడుకలను అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సూర్యనారాయణమూర్తికి, మహాసౌరనమస్కారాలు, అరుణకేతుక నమస్కారాలు, విశేషంగా పంచామృతాభిషేకం, ప్రత్యేక పూజలు, విద్యార్థులచే వేదపారాయణం గావించినట్లు ఫణిశర్మ తెలిపారు. కార్యక్రమంలో విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా స్వపరిపాలన దినోత్సవం



మోతె : స్వపరిపాలన దినోత్సవంలో పాల్గొన్న ఉపాధ్యాయులు, విద్యార్థులు

మోతె : మండల పరిధిలోని సిరికొండ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో శుక్రవారం విద్యార్థులు స్వపరిపాలన దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు ఉపాధ్యాయులుగా మారి తోటి విద్యార్థులకు పాఠాలు బోధించారు. కార్యక్రమంలో ఎంఈఓ గోపాల్‌రావు, పాఠశాల హెచ్‌ఎం శ్రీను, ఉపాధ్యాయులు శ్రీనివాసచారి, కోటేశ్వరరావు, ఉషారాణి, విద్యార్థులు పాల్గొన్నారు.

మఠంపల్లి : మండలంలోని బోజ్యాతండాలో గల ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో శుక్రవారం స్వపరిపాలన దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఉపాధ్యాయులు మారి తోటి విద్యార్థులకు పాఠాలు బోధించారు. అనంతరం ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు బహుమతులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో హెచ్‌ఎం శ్రీనివాసరెడ్డి, విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



మఠంపల్లిలో విద్యార్థులతో ఉపాధ్యాయులు

140 క్వింటాళ్ల రేషన్ బియ్యం పట్టివేత

కోదాడ : మండల పరిధిలోని నెమలిపురి కాలనీలో అక్రమంగా ఓ ఇంట్లో దాచిఉంచిన 140క్వింటాళ్ల రేషన్ బియ్యాన్ని శుక్రవారం పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. నెమలిపురికాలనీలో చింతారెడ్డి కోటిరెడ్డి అనే వ్యక్తికి చెందిన పాత ఇంట్లో సుల్తానీ రాంబాబు అనే వ్యక్తి 350బస్తాల రేషన్ బియ్యాన్ని నిల్వ ఉంచారనే సమాచారంతో రూరల్ ఎస్‌ఐ అనిల్‌రెడ్డి తన సిబ్బందితో దాడులు చేయగా ప్రజా పంపిణీ బియ్యం కలిగి ఉండగా స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌ఐ అనిల్‌రెడ్డి తెలిపారు.

అంగన్‌వాడీ కేంద్రాలకు చాక్లెట్ల పంపిణీ

మునగాల : మండలంలోని 44అంగన్‌వాడీ కేంద్రాల్లోని చిన్నారులకు శుక్రవారం స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీపీ ఎలక బిందు, ఎంపీడీఓ రమేష్ దీనదయాళ్ చేతుల మీదుగా అంగన్‌వాడీ టీచర్లకు చాక్లెట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో వైస్‌ఎంపీపీ బుచ్చిపాపయ్య, ఐసీడీఎస్ సీడీపీఓ పారిజాతం, ఐసీడీఎస్ సూపర్‌వైజర్లు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

సీసీరోడ్డు పనులు ప్రారంభం

మోతె : మండల పరిధిలోని సర్వారం, రావిపహాడ్, నామవరం, కూడలి గ్రామాల్లో శుక్రవారం సీసీరోడ్డు, డ్రైయినేజీ నిర్మాణ పనులను జెడ్పీటీసీ పుల్లారావు, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కీసర సంతోష్‌రెడ్డి ప్రారంభించారు. కార్యక్రమంలో నాయకులు ఉన్నారు.

మునగాల : మండలంలోని కలకోవ గ్రామంలో రూ.5లక్షలతో చేపట్టనున్న సీసీరోడ్డు పనులకు శుక్రవారం కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కొప్పుల జైపాల్‌రెడ్డి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నూతనంగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం గ్రామాల అభివృద్ధికి అధిక నిధులు కేటాయిస్తుందన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా నాయకులు ఎలక నరేందర్‌రెడ్డి, ఎంపీటీసీ గన్నా భవానీ, పార్టీ మండల ప్రధాన కార్యదర్శులు జిల్లేపల్లి వెంకటేశ్వర్లు, పనస విజయ్‌గౌడ్, నాయకులు దొంగరి అప్పారావు, పనస సింహాద్రి, దొంతగాని రవి, చిర్రా శ్రీను, తిప్పని వీరయ్య, ఉమామహేశ్వరరావు,ప్రవీణ్, వీరయ్య, భద్రమ్మ, సైదమ్మ, సిద్దుల నగేష్, పులి రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

అనంతగిరి : మండల పరిధిలోని పాలారం గ్రామంలో శుక్రవారం ఎంపీపీ చుండూరు వెంకటేశ్వరరావు, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ముస్కు శ్రీనివాసరెడ్డి శుక్రవారం సీసీరోడ్డు పనులు ప్రారంభించారు. కార్యక్రమంలో మట్టపల్లి రామకోటయ్య, మొక్క కాశీగౌడ్, పరుశురాములు, సైదులు, కార్యదర్శి రజిత తదితరులు పాల్గొన్నారు.

సంత్ సేవాలాల్ జీవితం ఆదర్శనీయం

మఠంపల్లి : సంత్‌సేవాలాల్ మహారాజ్ జీవితం ఆదర్శణీయమని ఎంఈఓ పానుగోతు చత్రునాయక్ అన్నారు. శుక్రవారం మండలంలోని భీల్యానాయక్‌తండా జెడ్పీ ఉన్నత పాఠశాలలో తెలంగాణ గిరిజన ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో శ్రీసంత్ సేవాలాల్ మహారాజ్ 285వ జయంతిని సందర్భంగా విద్యార్థులకు రూ.5వేల విలువ గల పరీక్షా సామగ్రిని అందజేశారు. అదేవిధంగా సేవాలాల్ మహారాజ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో సంఘం జిల్లా అధ్యక్షుడు బానోతు రామానాయక్, రాష్ట్ర కార్యదర్శి బానోతు మోతీలాల్‌నాయక్, మణిరాం, సైదులునాయక్, బాబునాయక్, వెంకట్రాం, హెచ్‌ఎం వేణుగోపాల్, ఉపాధ్యాయులు రాజేష్, రమాదేవి, నర్మద, వేణుమాదవ్, బ్రహ్మారెడ్డి పాల్గొన్నారు.

గరిడేపల్లి : మండల పరిధిలోని సీత్లాతండాలో శుక్రవారం సంతు సేవాలాల్ మహారాజ్ 285వ జయంతిని ఘనంగా కార్యక్రమాన్ని పెద్దల సమక్షంలో నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ.. గిరిజన ఆరాధ్యదైవం సంతు సేవాలాల్ మహారాజ్ జయంతిని ప్రతి సంవత్సరం ఫిబ్రవరి 15నుంచి 30వ తేదీ వరకు నిర్వహించనున్నారు. భోగ్ బండారు కార్యక్రమం నిర్వహించి సేవాలాల్ మహారాజ్ స్ఫూర్తిని కొనియాడారు. కార్యక్రమంలో గుగులోతు కృష్ణనాయక్, బాబునాయక్, నాగేశ్వరరావు, బాబునాయక్, సీత్లానాయక్, శ్రీను, సైదా, రాంబాబు, రవి, సోమ్లు తదితరులు పాల్గొన్నారు.



గరిడేపల్లి : సంతుసేవాలాల్ మహారాజ్ జయంతిలో పాల్గొన్న గిరిజనులు

ఘనంగా కనకదుర్గమ్మ జాతర

చిలుకూరు : మండలంలోని జెర్రిపోతులగూడెం గ్రామంలో శుక్రవారం కనకదుర్గమ్మ జాతరను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో కాంగ్రెస్, బీఆర్ఎస్, సీపీఐ పార్టీ ఆధ్వర్యంలో భారీ లైటింగ్ ప్రభలు, సంస్కృతి కార్యక్రమాలు నిర్వహించారు. సీపీఐ ఆధ్వర్యంలో కోలాట ప్రదర్శన నిర్వహించారు. అనంతరం పలువురు నాయకులు మాట్లాడారు. సంప్రదాయ కళలకు జాతరలు నిదర్శనమన్నారు. జాతరను శాంతియుతంగా ఐక్యంగా జరుపుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా భక్తులు ఆలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు, అభిషేకాలు నిర్వహించారు. జాతర సందర్భంగా గ్రామస్తులు గురువారం సాయంత్రం ప్రభబండ్లను అలకరించి ఆలయం వద్దకు తీసుకొని వచ్చి ప్రదక్షణలు చేసి ఆలయం ఆవరణంలో ప్రభలను వదిలేశారు. శుక్రవారం సాయంత్రం దేవాలయం ఆవరణం నుంచి తిరిగి ప్రభలను ఇంటికి తీసుకెళ్లడం ఆచారంగా వస్తుంది. గ్రామంలో ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా ఉండేందుకు చిలుకూరు ఎస్‌ఐ సురభి రాంబాబు బందోబస్త్ ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు, గ్రామస్తులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.



ఆలయంలో పూజలు చేస్తున్న భక్తులు

చర్చిపై దాడిచేసిన దుండగులను శిక్షించాలి



కోదాడఅర్బన్ : ఆందోళన వ్యక్తం చేస్తున్న క్రైస్తవులు

కోదాడఅర్బన్ : రంగారెడ్డి జిల్లా జన్వాడ గ్రామంలో మెథడిస్ట్ చర్చిపై అదేవిధంగా పాస్టర్, క్రైస్తవ భక్తులపై దాడికి పాల్పడిన ఘటనను ఖండిస్తూ శుక్రవారం పట్టణంలో పాస్టర్స్ ఫెలోషిప్, నియోజకవర్గ అన్ని మండలాల పాస్టర్స్ ఆధ్వర్యంలో ఆందోళన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పలువురు పాస్టర్లు మాట్లాడుతూ.. దాడికి పాల్పడిన దుండగులను తక్షణమే శిక్షించాలని డిమాండ్ చేశారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

గరిడేపల్లి : రంగారెడ్డి జిల్లా జన్వాడ గ్రామంలో క్రైస్తవులపై దాడి చేసిన నిందితులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం మండల కేంద్రంలోని మిర్యాలగూడ–హుజూర్‌నగర్ ప్రధాన రహదారిపై మండల పాస్టర్స్ ఫెలోషిప్ ఆధ్వర్యంలో శాంతి ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా నియోజకవర్గ అధ్యక్షుడు జేజే ఉదయబాబు, జేఏసీ అధ్యక్షుడు మంద బెంజిమెన్, మండల అధ్యక్షుడు ముత్తయి మాట్లాడారు. అనంతరం ఎస్‌ఐ, తహసీల్దార్‌లకు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో పాస్టర్ జోసఫ్, జీవన్, యోహాన్, అశోక్ బ్రదర్, రమేష్, జోసెఫ్, అబ్రహం పాల్గొన్నారు.

క్లుప్తంగా

మున్సిపల్ కమిషనర్‌గా అశోక్‌రెడ్డి బాధ్యతల స్వీకరణ



అశోక్‌రెడ్డిని సన్మానిస్తున్న మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్, కౌన్సిలర్లు

నేరేడుచర్ల : స్థానిక మున్సిపల్ కమిషనర్‌గా ఎ.అశోక్‌రెడ్డి శుక్రవారం బాధ్యతలు చేపట్టారు. ప్రస్తుతం పనిచేసిన కమిషనర్ వెంకటేశ్వర్లు మంచిర్యాల జిల్లాకు బదిలీపై వెళ్లారు. ఈ సందర్భంగా అశోక్‌రెడ్డిని మున్సిపల్ చైర్మన్ బచ్చలకూరి ప్రకాశ్, వైస్‌చైర్మన్ అలక సరిత, కౌన్సిలర్లు ఘనంగా సత్కరించారు.

రామాలయ పునర్నిర్మాణానికి విరాళాలు అందజేత



విరాళం అందజేస్తున్న దాత కాటేపల్లి కృష్ణ

కోదాడఅర్బన్ : పట్టణంలోని రామాలయం పునఃనిర్మాణలో భాగంగా మార్చి 20న దేవతామూర్తుల విగ్రహాల ప్రతిష్ఠ మహోత్సవానికి పట్టణానికి చెందిన పలువురు వైశ్య ప్రముఖులు శుక్రవారం భారీగా విరాళాలు అందజేశారు. పట్టణానికి చెందిన సూరే రాఘవరావు రూ.12లక్షలు, ఇమ్మడి సూర్యప్రకాష్ కుమారుడు ఇమ్మడి రమేష్ రూ.10లక్షలు, నీలా సత్యనారాయణ రూ.10లక్షలు, చీదళ్ల కృష్ణమూర్తి రూ.10లక్షలు, కాటేపల్లి నరసింహారావు రూ.10లక్షలు, చెక్క హరిబాబు రూ.10లక్షలు, కాకుమాను శ్రీపతిరెడ్డి రూ.10లక్షల విరాళాలు అందజేసినట్లు ధర్మకర్తలు నాగుబండి రంగా, నాగుబండి రంగనాథ్, ఉత్సవ కమిటీ సభ్యులు తెలిపారు.

టీఎస్‌పీఎస్సీ సభ్యురాలు రజినీకుమారికి సన్మానం

మునగాల : టీఎస్‌పీఎస్సీ బోర్డు సభ్యురాలిగా ఇటీవల నియమితులైన పాల్వాయి రజినీకుమారిని శుక్రవారం హైదరాబాద్‌లో మండలానికి చెందిన పలువురు యువకులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆమెను శాలువాతో సత్కరించారు. అనంతరం వారు మాట్లాడారు. జీఓ 46పై చర్చించాలని కోరారు. కలిసిన వారిలో మండలానికి చెందిన యువకులు మీసేవ శర్మ, సిరికొండ సతీష్, సిరికొండ అజయ్, లొడంగి గోపి, పసుపులేటి సందీప్, తరుణ్, నవీన్, సాయి ఉన్నారు.

విద్యార్థులకు వసతులు కల్పించాలి

మఠంపల్లి : మండల కేంద్రంలోని మోడల్ స్కూల్‌లో విద్యార్థులకు కనీస వసతులు కల్పించాలని ఎస్ఎస్‌యూఐ మండల అధ్యక్షుడు జగన్‌నాయక్ కోరారు. శుక్రవారం ఆయన స్థానికంగా మోడల్‌ను సందర్శించి విద్యార్థులతో మాట్లాడిన అనంతరం విలేకరులతో మాట్లాడారు. మోడల్‌స్కూల్‌లో నీటివసతి సక్రమంగా లేదని, గదులకు తలుపులు, ఫ్యాన్లు, హాస్టల్‌లో మెనూ సరిగా లేదని వెంటనే అధికారులు సమస్యను పరిష్కరించాలని కోరారు. ఆయన వెంట సంఘం నాయకులు అచ్చీరాం, రామ్‌చరణ్, విద్యార్థులు తదితరులున్నారు.

రోడ్డు ప్రమాదంలో దంపతులకు తీవ్ర గాయాలు

మునగాల : రోడ్డు ప్రమాదంలో దంపతులకు తీవ్ర గాయాలయ్యా యి. ఈ ఘటన శుక్రవారం మునగాల మండలం మాధవరం శివారులో విజయవాడ–హైదరాబాద్ హైవేపై జరిగింది. వివరాలు.. ఆంధ్రప్రదేశ్‌లోని విజయవాడలో అటవీశాఖలో విధులు నిర్వర్తిస్తున్న జీవీఎస్. మురళీకృష్ణ తన భార్యతో కలిసి కారులో విజయవాడ నుంచి హైదరాబాద్ వెళ్తున్నాడు. మార్గమధ్యలో మునగాల మండలం మాధవరం గ్రామ శివారులో కారు అదుపుతప్పి డివైడర్‌ను ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో మురళీకృష్ణ రెండు కాళ్లకు తీవ్ర గాయాలు కాగా అతడి భార్య నడుముకు గాయాలయ్యాయి. స్థానికులు 108 లో సూర్యాపేట ఏరియా ఆస్పత్రికి తరలించారు. ప్రమాదానికి సంబంధించి ఎటువంటి ఫిర్యాదు అందలేదని స్థానిక ఎస్ఐ అంజిరెడ్డి తెలిపారు.

నిధులు కేటాయించాలి

నేరేడుచర్ల : కేంద్ర ప్రభుత్వం విద్యారంగానికి నిధులు కేటాయించాలని టీఎస్ యూటీఎఫ్ జిల్లా కార్యదర్శి అనిల్‌కుమార్ అన్నారు. శుక్రవారం దేశ వ్యాప్తంగా ఒక్కరోజు సమ్మెలో భాగంగా టీఎస్ యూటీఎఫ్ సంఘీభావంగా మండలంలోని పెంచికల్‌దిన్న జెడ్పీ ఉన్నత పాఠశాల, ఎంపీఎస్ స్కూల్‌లలో నల్లబ్యాడ్జీలతో నిరసన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో గెజిటెడ్ హెచ్ఎం ఎల్. శ్రీనివాస్‌రావు, నాయకులు గోపయ్య, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఉత్తమ్ సహకారంతో అభివృద్ధి

గరిడేపల్లి : రాష్ట్ర ఇరిగేషన్, పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి సహకారంతో మండలంలోని పోనుగోడు గ్రామ అభివృద్ధి చేస్తానని టీపీసీసీ ఆర్గనైజింగ్ కార్యదర్శి మాజీ ఎంపీటీసీ కటికం రమేష్ అన్నారు. శుక్రవారం గ్రామంలో 12వ వార్డులో ఉపాధిహామీ పథకం నిధులతో నిర్మిస్తున్న సీసీరోడ్డు పనులకు ఆయన శంకుస్థాపన చేసి మాట్లాడారు. కార్యక్రమంలో ఎంపీటీసీ వెంకటరమణ, లక్ష్మీనారాయణ, రాంబాబు, వెంకటేశ్వర్లు ఉన్నారు.

కేంద్ర ప్రభుత్వాన్ని గద్దెదించే వరకు పోరాటాలు

హుజూర్‌నగర్ : కేంద్రంలోని మోదీ ప్రభుత్వాన్ని గద్దెదించే వరకు పోరాటాలు కొనసాగుతాయని రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు కొప్పోజు సూర్యనారాయణ, రైతు సంఘం రాష్ట్ర నాయకుడు పల్లె వెంకట్‌రెడ్డి, ఐఎన్‌టీయూసీ నియోజకవర్గం అధ్యక్షుడు బెల్లంకొండ గురవయ్య, రైతు కూలీ సంఘం జిల్లా నాయకులు పోటు లక్ష్మయ్య అన్నారు. కేంద్ర ప్రభుత్వ కార్మిక, కర్షక, ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసిస్తూ శుక్రవారం ఎస్‌కేఎం, కార్మిక సంఘాల ఐక్య కార్యాచరణ కమిటీ ఆధ్వర్యంలో హుజూర్‌నగర్‌లో ప్రదర్శన, బందును నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. రైతాంగ పోరాట ఫలితంగా కేంద్ర ప్రభుత్వం మూడు వ్యవసాయ చట్టాలను ఉపసంహరిస్తూ రైతులకు రాత పూర్వకంగా హామీ ఇచ్చిందని, కానీ నేటి వరకు అమలు చేయకపోగా వ్యవసాయ రంగాన్ని కార్పొరేట్ శక్తులకు కట్టబెట్టేందుకు ప్రయత్నం చేస్తుందని ఆరోపించారు. గతంలో రైతులపై పెట్టిన కేసులను బేషరతుగా ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం అశాస్త్రీయంగా నిర్ణయించిన మద్దతు ధరల కంటే తక్కువ ధరకు కొనుగోలు చేయడంతో రైతులు కోట్లాది రూపాయలు నష్టపోతున్నారని అన్నారు. కార్యక్రమంలో వివిధ పార్టీల, ప్రజా సంఘాల నాయకులు యల్లావుల రాములు, మేకల నాగేశ్వరరావు, జడ శ్రీనివాస్, శీలం శ్రీనివాస్, కాకి అజయ్, పాశం రామరాజు, పచ్చిపాల ఉపేందర్, జక్కుల రమేష్, దుగ్గి బ్రహ్మం, గుండు వెంకటేశ్వర్లు, జెట్టి ప్రసాద్, యలక సోమయ్య, దేవరం మల్లేశ్వరి, రమేష్, కష్ణ, మల్లయ్య, సైదా, హుస్సేన్, వెంకటరెడ్డి, గోపి, ముక్కంటి, రాము పాల్గొన్నారు.

కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

నడిగూడెం : కార్మిక, కర్షకుల సమస్యలను పరిష్కరించాలని గీత కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి బెల్లంకొండ వెంకటేశ్వర్లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం మండల కేంద్రంలో మోదీ ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక, కర్షక వ్యతిరేక విధానాలకు నిరసనగా ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో ఆయన పాల్గొని మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం రైతు, కార్మిక వ్యతిరేక చట్టాలను వెనక్కి తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి బెల్లంకొండ సత్యనారాయణ, నాయకులు కొరట్ల శ్రీనివాస్, వెంకన్న, లతీఫ్‌బాబు, శ్రీను, తిరుమలి, పెదవెంకన్న ఉన్నారు.



హుజూర్‌నగర్ : పట్టణంలో ప్రదర్శన నిర్వహిస్తున్న నాయకులు



నేరేడుచర్లలో నిరసన వ్యక్తం చేస్తున్న కార్మిక సంఘాలు

కేంద్ర ప్రభుత్వ వైఖరి నశించాలి

చిలుకూరు : ప్రజా వ్యతిరేక విధానాలపై కేంద్ర ప్రభుత్వ వైఖరి నశించాలని పలువురు సీపీఐ నాయకులు అన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేట్ పరం చేస్తున్న కేంద్ర ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా శుక్రవారం దేశవ్యాప్తంగా భారత్ బంద్ నిర్వహించారు. కార్యక్రమంలో పార్టీ మండల కార్యదర్శి మండవ వెంకటేశ్వర్లు, పార్టీ జిల్లా, మండల నాయకులు దొడ్డా వెంకటయ్య, సాహెబ్ అలీ, చిలువేరు అంజనేయులు, ముక్కా లక్ష్మీనారాయణ, మండవ అచ్చయ్య, చేపూరి కొండలు, రాము, దొడ్డా నాగేశ్వరరావు, కొడారు శ్రీను, మాదవరపు లక్ష్మయ్య, జానీ, అంజయ్య, రాంబాబు పాల్గొన్నారు.

గ్రామీణ బంద్ ప్రశాంతం

మునగాల : కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ దేశ వ్యాప్తంగా అఖిలపక్షం ఆధ్వర్యంలో చేపట్టిన గ్రామీణ బంద్ శుక్రవారం మండలంలో ప్రశాంతంగా ముగిసింది. ఈ బంద్‌లో అఖిలపక్ష నాయకులు, ఏఐటీయూసీ, ఏఐఎస్ఎఫ్, ఐఎన్‌టీయూసీ, గ్రామ పంచాయతీ ఉద్యోగుల సంఘం, భవన నిర్మాణ కార్మిక సంఘం, హామాలీలు, రిక్షా, ఆటో కార్మికులు పాల్గొన్నారు. కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు దేవరం వెంకటరెడ్డి, జిల్లా కమిటీ సభ్యుడు షేక్ సైదా, మండల రైతు సంఘం అధ్యక్ష, కార్యదర్శులు చందా చంద్రయ్య, డి.స్టాలిన్ రెడ్డి, సీఐటీయూ మండల కార్యదర్శి బచ్చలకూరి స్వరాజ్యం, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు ఆరె.రామకృష్ణారెడ్డి, కిన్నెర వెంకన్న, డీవైఎఫ్ఐ మండల కార్యదర్శి గడ్డం వినోద్, సీపీఐ మండల కార్యదర్శి ప్రభాకర్, జిల్లా సహాయ కార్యదర్శి సీతారామ్, మహిళా నాయకురాల్లు జూలకంటి విజయలక్ష్మి, జానీ, గుర్వమ్మ, వాణి పాల్గొన్నారు.

నేరేడుచర్లలో కార్మిక సంఘాల నిరసన

నేరేడుచర్ల : కేంద్రంలోని నరేంద్రమోదీ ప్రభుత్వం తీసుకొచ్చిన కార్మిక వ్యతిరేక చట్టాలను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం మండల కేంద్రంలో సీపీఎం, సీపీఐ పార్టీల అనుబంధ కార్మిక సంఘాల వేర్వేరుగా ర్యాలీలు, రాస్తారోకోలు నిర్వహించారు. కార్యక్రమంలో సీపీఎం, సీపీఐ నాయకులు పారేపల్లి శేఖర్‌రావు, దూళిపాల ధనుంజయ నాయుడు, నగేష్, నాయకులు తిరుపతయ్య, రాంమ్మూర్తి, శ్రీను, సైదులు, మీనయ్య ఉన్నారు.

కేంద్ర ప్రభుత్వంపై పోరాటం ఆగదు

కోదాడఅర్బన్ : కేంద్ర ప్రభుత్వ మెడలు వంచేదాకా మా పోరాటం ఆగదని ఐక్యకార్మిక సంఘాలు, రైతు కూలీ సంఘాల నాయకులు పేర్కొన్నారు. గ్రామీణ భారత్ బంద్‌లో భాగంగా శుక్రవారం కోదాడలో ఏఐటీయూసీ, సీఐటీయూ, ఐఎఫ్‌టీయూ, రైతు సంఘాల ఆధ్వర్యంలో స్థానిక సీపీఐ కార్యాలయం నుంచి రాజీవ్‌చౌరస్తా వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి మేకల శ్రీనివాసరావు అధ్యక్షతన సభ నిర్వహించారు. ఈ సభలో ఆయా సంఘాల నాయకులు వక్కవంతుల కోటేశ్వరరావు, బుర్రి శ్రీరాములు మాట్లాడారు. కార్యక్రమంలో పార్టీల నాయకులు లతీఫ్, సత్యనారాయణ, ధనమూర్తి, ఎం.ముత్యాలు, రాధాకృష్ణ, అచ్యుతరావు, నర్సింహారావు, బసవయ్య, ప్రసాద్, గోపమ్మ, మమత పాల్గొన్నారు.

మఠంపల్లి : దేశవ్యాప్తంగా అఖిలపక్ష కార్మిక సంఘాల భారత్ బంద్‌లో భాగంగా శుక్రవారం మండల కేంద్రంలో సీఐటీయూ ఆధ్వర్యంలో రాస్తారోకో నిర్వహించారు. కార్యక్రమంలో అఖిలపక్ష నాయకులు రసమియా, బాలునాయక్, పున్నయ్య, పాండునాయక్, రాజ్యలక్ష్మి, మంజుల, సంతోష్, నీలాబాయి, రవి, మైసయ్య, శాంతాకుమారి, గోవిందమ్మ, భవానీ, నాగులుమీరా, బాల్‌రెడ్డి, సుజాత, దేవదానం, దాసు తదితరులున్నారు.

గరిడేపల్లి : దేశవ్యాప్త సమ్మెలో భాగంగా మండల కేంద్రంలో శుక్రవారం ఏఐటీయూసీ, సీఐటీయూ, ఐఎఫ్‌టీయూ, ఐఎన్‌టీయూసీల ఆధ్వర్యంలో రాస్తారోకో నిర్వహించారు. కార్యక్రమంలో సీపీఐ మండల కార్యదర్శి పోకల వెంకటేశ్వర్లు, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు త్రిపురం అంజన్‌రెడ్డి, మాజీ జెడ్పీటీసీ పెండెం శ్రీనివాస్, సీఐటీయూ జిల్లా నాయకులు షేక్ యాకూబ్, మైబెల్లి, ఐఎఫ్‌టీయూ జిల్లా అధ్యక్షుడు కామళ్ల నవీన్, ఏఐటీయూసీ జిల్లా నాయకులు త్రిపురం సుధాకర్‌రెడ్డి, బాణోతు శివ, అంగన్‌వాడీ టీచర్స్, ఆశవర్కర్లు పాల్గొన్నారు.

మేళ్లచెరువు : కేంద్ర ప్రభుత్వం కార్మిక, రైతాంగ వ్యతిరేక విధానాలు విడనాడి నూతన కార్మిక చట్టాల ఆలోచనలు విరమించుకోవాలని సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యుడు వట్టెపు సైదులు పేర్కొన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో నిర్వహించిన దేశ వ్యాప్త సమ్మెలో భాగంగా రాస్తారోకో నిర్వహించారు. కార్యక్రమంలో బాలాజీ, శ్రీను, రామారావు, ఠాగూర్, గంగరాజు, నాగునాయక్, లక్ష్మి, నాగేంద్ర, ప్రమీల తదితరులు పాల్గొన్నారు.

మోతె : మోదీని గద్దెదించేంత వరకు పోరాడుతామని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మట్టిపెల్లి సైదులు అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో నిర్వహించిన సమ్మెలో పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో ఏఐకేఎంఎస్ జిల్లా సహాయ కార్యదర్శి కోట మధుసూదన్‌రెడ్డి, సీపీఎం మండల కార్యదర్శి ముల్కూరి గోపాల్‌రెడ్డి, ఏసు, స్వరాజ్యం, పోతయ్య, మల్లయ్య, తదితరులు పాల్గొన్నారు.



మఠంపల్లిలో రాస్తారోకో చేస్తున్న అఖిలపక్ష కార్మికులు



గరిడేపల్లి : రాస్తారోకో చేస్తున్న అఖిలపక్షాల నాయకులు



మేళ్లచెరువు : రాస్తారోకో చేస్తున్న సీఐటీయూ నాయకులు



మునగాల : అఖిలపక్షం ఆధ్వర్యంలో ధర్నాలో పాల్గొన్న కార్మికులు



చిలుకూరు : రాస్తారోకో చేస్తున్న సీపీఐ నాయకులు



నడిగూడెం : ఆందోళన చేస్తున్న నాయకులు

బస్ సర్వీసులు రద్దు

కోదాడఅర్బన్ : మేడారం సమ్మక్క, సారక్క జాతర సందర్భంగా కోదాడ డిపో నుంచి వివిధ రూట్లలో తిరిగే బస్ సర్వీసులను కొద్దిరోజుల పాటు రద్దు చేస్తున్నట్లు కోదాడ డిపో మేనేజర్ దేవులపల్లి శ్రీహర్ష శుక్రవారం తెలిపారు. కోదాడ డిపో పరిధిలోని దొండపాడు, కేశవాపురం, వెలిదండ, యాతవాకిళ్ల, నర్సింహులగూడెం, మట్టపల్లి గ్రామాల రూట్లలో తిరిగే బస్సులను ఈనెల 25వ రకు రద్దు చేస్తున్నట్లు, అందుకు ప్రయాణికులు సహకరించాలని ఆయన కోరారు.

నిధుల అవకతవకలపై విచారణ

మేళ్లచెరువు : మండల కేంద్రంలోని పీఏసీఎస్‌లో సీఈఓ నిధుల అవకతవకలకు పాల్పడ్డారని ఇటీవల రైతులు ఫిర్యాదు చేశారు. దీంతో శుక్రవారం అధికారులు విచారణ చేపట్టారు. పరిమితికి మించి దీర్ఘకాలిక రుణాలు, రుణాల మంజూరు, గోడౌన్ నిర్మాణంలో చేతివాటం వంటి అంశాలపై విచారణ చేపట్టారు. మరో రెండు రోజుల పాటు విచారణ జరగనున్నట్లు పూర్తి విచారణ అనంతరం వివరాలు వెల్లడిస్తామని అసిస్టెంట్ రిజిస్ట్రార్ అంజయ్య, జూనియర్ ఇన్‌స్పెక్టర్ అంబేద్కర్ తెలిపారు.

నంబర్ ప్లేట్‌లేని వాహనాలు నడిపితే చర్యలు

కోదాడరూరల్ : నంబర్ ప్లేట్ లేకుండా వాహనాలు నడిపితే చట్టరీత్యా చర్యలు తప్పవని పట్టణ సీఐ టి.రాము హెచ్చరించారు. శుక్రవారం పట్టణంలోని పలు సెంటర్‌లో నంబర్ ప్లేట్, లైసెన్స్‌లు లేకుండా నడుపుతున్న ద్విచక్రవాహలపై స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. ఈ డ్రైవ్‌లో నంబర్ ప్లేట్, లైసెన్స్‌లు, సరైన పత్రాలు లేకుండా వాహనాలు నడుపుడుతున్న 53ద్విచక్రవాహనాలను పట్టుకొని జరిమానా విధించినట్లు తెలిపారు.

సమయాన్ని సద్వినియోగం చేసుకోవాలి

గరిడేపల్లి : విద్యార్థులు పరీక్షల సమయంలో భయాందోళనలు ఒత్తిడిలు లేకుండా సమయాన్ని సద్వినియోగం చేసుకోవాలని లయన్స్ క్లబ్ డిస్ట్రిక్ట్ చైర్మన్ బట్టు మధు, క్లబ్ అధ్యక్షుడు చల్లా ప్రభాకర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని కీతవారిగూడెం, రాయినిగూడెం పాఠశాలల్లో విద్యార్థులకు అల్పాహారం అందించే కార్యక్రమ ప్రారంభానికి మాజీ రీజనల్ చైర్మన్ లయన్స్ డిస్ట్రిక్ట్ చైర్మన్ సుందరి నాగయ్య, వ్యాపారవేత్త రాచకొండ శభరినాథ్ దాతలుగా సహకరించగా కార్యక్రమాలను హెచ్‌ఎంలు ఎం.సువర్ణ, డి.జానకిరెడ్డి ప్రారంభించారు. కార్యక్రమంలో క్లబ్ కార్యదర్శి జిలకర రామస్వామి, సభ్యులు గంటా రంగారెడ్డి, ఉప్పుల లక్ష్మారెడ్డి, చిత్రం విశ్వనాథ్, ఉపాధ్యాయులు సీహెచ్ వీరబాబు, దాడి నర్సిరెడ్డి, రామిశెట్టి వీరనారాయణ, ఏవీ ప్రసాద్, వెన్న శైలజ, ఎస్‌కె రఫీ, శేఖర్‌రెడ్డి, భాగ్యరాణి, వెంకటేశ్వర్లు, సత్యనారాయణ, రామారావు, గోవిందరెడ్డి, మంగమ్మ పాల్గొన్నారు.

కల్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ

మేళ్లచెరువు : మండలంలోని 55మంది లబ్ధిదారులకు మంజూరైన కల్యాణలక్ష్మి చెక్కులను మండల కేంద్రంలో ఎంపీపీ పద్మ సైదేశ్వరరావు శుక్రవారం పంపిణీ చేశారు. కార్యక్రమంలో తహసీల్దార్ జ్యోతి, గోవిందరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా రథసప్తమి వేడుకలు

హుజూర్‌నగర్ : పట్టణంలోని శ్రీవేణుగోపాల సీతారామచంద్రస్వామి దేవాలయంలో శుక్రవారం రథసప్తమి వేడుకలు వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో స్వామివారికి ప్రాతఃకాలార్చన, గులాబీ పూలతో సూర్య సహస్రనామాలు, ఆదిత్య హృదయ పారాయణం చేశారు. మహిళలు తిరుపావై సేవాకాలంను శ్రావ్యంగా గానం చేశారు. కట్టెల పొయ్యిపై పాయసం వండి స్వామివారికి సమర్పించి భక్తులకు ప్రసాదంగా పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఆలయ స్థానాచార్యులు, పూజారులు, అధికారులు, భక్తులు పాల్గొన్నారు.

హుజూర్‌నగర్‌రూరల్ : మండలంలోని బూరుగడ్డలో ఉన్న శ్రీఆదివరహ లక్ష్మీనర్సింహ వేణుగోపాల స్వామి దేవాలయంలో రథసప్తమి వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో ఉదయం సుప్రభాతసేవ, ఆరాధన, స్వామివార్లకు పంచామృతాలతో అభిషేకం, మంగళశాసనం, గోమాతకు పూజా కార్యక్రమాలను వైభవంగా నిర్వహించారు. అనంతరం శ్రీగోదా వేణుగోపాల భజన బృందం ఆధ్వర్యంలో భజన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ చైర్మన్ గండు సైదులు, ఈఓ ఎంపీ లక్ష్మణరావు, అర్చకులు హరీష్‌కుమార్‌చార్యులు, మనోహరాచార్యులు, కిరణ్‌గౌడ్, గోవిందరెడ్డి, గోపాలం, లింగయ్య, ఎలమంచమ్మ, భక్తులు పాల్గొన్నారు.



హుజూర్‌నగర్ : పాయసం వండుతున్న పూజారులు, మహిళలు



హుజూర్‌నగర్ రూరల్ : గోమాతకు పూజలు చేస్తున్న భక్తులు

మఠంపల్లి : మండలంలోని మట్టపల్లి క్షేత్రంలో గల శ్రీలక్ష్మీనరసింహ వేదస్మార్త పాఠశాలలో శుక్రవారం మాఘమాసం రథసప్తమి వేడుకలను అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సూర్యనారాయణమూర్తికి, మహాసౌరనమస్కారాలు, అరుణకేతుక నమస్కారాలు, విశేషంగా పంచామృతాభిషేకం, ప్రత్యేక పూజలు, విద్యార్థులచే వేదపారాయణం గావించినట్లు ఫణిశర్మ తెలిపారు. కార్యక్రమంలో విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా స్వపరిపాలన దినోత్సవం



మోతె : స్వపరిపాలన దినోత్సవంలో పాల్గొన్న ఉపాధ్యాయులు, విద్యార్థులు

మోతె : మండల పరిధిలోని సిరికొండ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో శుక్రవారం విద్యార్థులు స్వపరిపాలన దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు ఉపాధ్యాయులుగా మారి తోటి విద్యార్థులకు పాఠాలు బోధించారు. కార్యక్రమంలో ఎంఈఓ గోపాల్‌రావు, పాఠశాల హెచ్‌ఎం శ్రీను, ఉపాధ్యాయులు శ్రీనివాసచారి, కోటేశ్వరరావు, ఉషారాణి, విద్యార్థులు పాల్గొన్నారు.

మఠంపల్లి : మండలంలోని బోజ్యాతండాలో గల ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో శుక్రవారం స్వపరిపాలన దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఉపాధ్యాయులు మారి తోటి విద్యార్థులకు పాఠాలు బోధించారు. అనంతరం ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు బహుమతులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో హెచ్‌ఎం శ్రీనివాసరెడ్డి, విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



మఠంపల్లిలో విద్యార్థులతో ఉపాధ్యాయులు

140 క్వింటాళ్ల రేషన్ బియ్యం పట్టివేత

కోదాడ : మండల పరిధిలోని నెమలిపురి కాలనీలో అక్రమంగా ఓ ఇంట్లో దాచిఉంచిన 140క్వింటాళ్ల రేషన్ బియ్యాన్ని శుక్రవారం పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. నెమలిపురికాలనీలో చింతారెడ్డి కోటిరెడ్డి అనే వ్యక్తికి చెందిన పాత ఇంట్లో సుల్తానీ రాంబాబు అనే వ్యక్తి 350బస్తాల రేషన్ బియ్యాన్ని నిల్వ ఉంచారనే సమాచారంతో రూరల్ ఎస్ఐ అనిల్‌రెడ్డి తన సిబ్బందితో దాడులు చేయగా ప్రజా పంపిణీ బియ్యం కలిగి ఉండగా స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ అనిల్‌రెడ్డి తెలిపారు.

అంగన్‌వాడీ కేంద్రాలకు చాక్లెట్ల పంపిణీ

మునగాల : మండలంలోని 44అంగన్‌వాడీ కేంద్రాల్లోని చిన్నారులకు శుక్రవారం స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీపీ ఎలక బిందు, ఎంపీడీఓ రమేష్ దీనదయాళ్ చేతుల మీదుగా అంగన్‌వాడీ టీచర్లకు చాక్లెట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో వైస్‌ఎంపీపీ బుచ్చిపాపయ్య, ఐసీడీఎస్ సీడీపీఓ పారిజాతం, ఐసీడీఎస్ సూపర్‌వైజర్లు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

సీసీరోడ్డు పనులు ప్రారంభం

మోతె : మండల పరిధిలోని సర్వారం, రావిపహాడ్, నామవరం, కూడలి గ్రామాల్లో శుక్రవారం సీసీరోడ్డు, డ్రెయినేజీ నిర్మాణ పనులను జెడ్పీటీసీ పుల్లారావు, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కీసర సంతోష్‌రెడ్డి ప్రారంభించారు. కార్యక్రమంలో నాయకులు ఉన్నారు.

మునగాల : మండలంలోని కలకోవ గ్రామంలో రూ.5లక్షలతో చేపట్టనున్న సీసీరోడ్డు పనులకు శుక్రవారం కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కొప్పుల జైపాల్‌రెడ్డి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నూతనంగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం గ్రామాల అభివృద్ధికి అధిక నిధులు కేటాయిస్తుందన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా నాయకులు ఎలక నరేందర్‌రెడ్డి, ఎంపీటీసీ గన్నా భవానీ, పార్టీ మండల ప్రధాన కార్యదర్శులు జిల్లేపల్లి వెంకటేశ్వర్లు, పనస విజయ్‌గౌడ్, నాయకులు దొంగరి అప్పారావు, పనస సింహాద్రి, దొంతగాని రవి, చిర్రా శ్రీను, తిప్పని వీరయ్య, ఉమామహేశ్వరరావు,ప్రవీణ్, వీరయ్య, భద్రమ్మ, సైదమ్మ, సిద్దుల నగేష్, పులి రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

అనంతగిరి : మండల పరిధిలోని పాలారం గ్రామంలో శుక్రవారం ఎంపీపీ చుండూరు వెంకటేశ్వరరావు, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ముస్కు శ్రీనివాసరెడ్డి శుక్రవారం సీసీరోడ్డు పనులు ప్రారంభించారు. కార్యక్రమంలో మట్టపల్లి రామకోటయ్య, మొక్క కాశీగౌడ్, పరుశురాములు, సైదులు, కార్యదర్శి రజిత తదితరులు పాల్గొన్నారు.

సంత్ సేవాలాల్ జీవితం ఆదర్శనీయం

మఠంపల్లి : సంత్‌సేవాలాల్ మహారాజ్ జీవితం ఆదర్శనీయమని ఎంఈఓ పానుగోతు చత్రు నాయక్ అన్నారు. శుక్రవారం మండలంలోని భీల్యానాయక్‌తండా జెడ్పీ ఉన్నత పాఠశాలలో తెలంగాణ గిరిజన ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో శ్రీసంత్ సేవాలాల్ మహారాజ్ 285వ జయంతిని సందర్భంగా విద్యార్థులకు రూ.5వేల విలువ గల పరీక్షా సామగ్రిని అందజేశారు. అదేవిధంగా సేవాలాల్ మహారాజ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో సంఘం జిల్లా అధ్యక్షుడు బానోతు రామానాయక్, రాష్ట్ర కార్యదర్శి బానోతు మోతీలాల్‌నాయక్, మణిరాం, సైదులునాయక్, బాబునాయక్, వెంకట్రాం, హెచ్‌ఎం వేణుగోపాల్, ఉపాధ్యాయులు రాజేష్, రమాదేవి, నర్మద, వేణుమాధవ్, బ్రహ్మారెడ్డి పాల్గొన్నారు.

గరిడేపల్లి : మండల పరిధిలోని సీత్లాతండాలో శుక్రవారం సంతు సేవాలాల్ మహారాజ్ 285వ జయంతిని ఘనంగా కార్యక్రమాన్ని పెద్దల సమక్షంలో నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ.. గిరిజన ఆరాధ్యదైవం సంతు సేవాలాల్ మహారాజ్ జయంతిని ప్రతి సంవత్సరం ఫిబ్రవరి 15నుంచి 30వ తేదీ వరకు నిర్వహించనున్నారు. భోగ్ బండారు కార్యక్రమం నిర్వహించి సేవాలాల్ మహారాజ్ స్ఫూర్తిని కొనియాడారు. కార్యక్రమంలో గుగులోతు కృష్ణనాయక్, బాబునాయక్, నాగేశ్వరరావు, బాబునాయక్, సీత్లానాయక్, శ్రీను, సైదా, రాంబాబు, రవి, సోమ్లు తదితరులు పాల్గొన్నారు.



గరిడేపల్లి : సంతుసేవాలాల్ మహారాజ్ జయంతిలో పాల్గొన్న గిరిజనులు

ఘనంగా కనకదుర్గమ్మ జాతర

చిలుకూరు : మండలంలోని జెర్రిపోతులగూడెం గ్రామంలో శుక్రవారం కనకదుర్గమ్మ జాతరను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో కాంగ్రెస్, బీఆర్ఎస్, సీపీఐ పార్టీ ఆధ్వర్యంలో భారీ లైటింగ్ ప్రభలు, సంస్కృతి కార్యక్రమాలు నిర్వహించారు. సీపీఐ ఆధ్వర్యంలో కోలాట ప్రదర్శన నిర్వహించారు. అనంతరం పలువురు నాయకులు మాట్లాడారు. సంప్రదాయ కళలకు జాతరలు నిదర్శనమన్నారు. జాతరను శాంతియుతంగా ఐక్యంగా జరుపుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా భక్తులు ఆలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు, అభిషేకాలు నిర్వహించారు. జాతర సందర్భంగా గ్రామస్తులు గురువారం సాయంత్రం ప్రభబండ్లను అలకరించి ఆలయం వద్దకు తీసుకొని వచ్చి ప్రదక్షణలు చేసి ఆలయం ఆవరణంలో ప్రభలను వదిలేశారు. శుక్రవారం సాయంత్రం దేవాలయం ఆవరణం నుంచి తిరిగి ప్రభలను ఇంటికి తీసుకెళ్లడం ఆచారంగా వస్తుంది. గ్రామంలో ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా ఉండేందుకు చిలుకూరు ఎస్ఐ సురభి రాంబాబు బందోబస్త్ ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు, గ్రామస్తులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.



ఆలయంలో పూజలు చేస్తున్న భక్తులు

చర్చిపై దాడిచేసిన దుండగులను శిక్షించాలి



కోదాడఅర్బన్ : ఆందోళన వ్యక్తం చేస్తున్న క్రైస్తవులు

కోదాడఅర్బన్ : రంగారెడ్డి జిల్లా జన్వాడ గ్రామంలో మెథడిస్ట్ చర్చిపై అదేవిధంగా పాస్టర్, క్రైస్తవ భక్తులపై దాడికి పాల్పడిన ఘటనను ఖండిస్తూ శుక్రవారం పట్టణంలో పాస్టర్స్ ఫెలోషిప్, నియోజకవర్గ అన్ని మండలాల పాస్టర్స్ ఆధ్వర్యంలో ఆందోళన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పలువురు పాస్టర్లు మాట్లాడుతూ.. దాడికి పాల్పడిన దుండగులను తక్షణమే శిక్షించాలని డిమాండ్ చేశారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

గరిడేపల్లి : రంగారెడ్డి జిల్లా జన్వాడ గ్రామంలో క్రైస్తవులపై దాడి చేసిన నిందితులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం మండల కేంద్రంలోని మిర్యాలగూడ–హుజూర్‌నగర్ ప్రధాన రహదారిపై మండల పాస్టర్స్ ఫెలోషిప్ ఆధ్వర్యంలో శాంతి ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా నియోజకవర్గ అధ్యక్షుడు జేజే ఉదయబాబు, జేఏసీ అధ్యక్షుడు మంద బెంజిమెన్, మండల అధ్యక్షుడు ముత్తయి మాట్లాడారు. అనంతరం ఎస్ఐ, తహసీల్దార్‌లకు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో పాస్టర్ జోసఫ్, జీవన్, యోహాన్, అశోక్ బ్రదర్, రమేష్, జోసెఫ్, అబ్రహం పాల్గొన్నారు.